Paadana Telugu pata (పాడనా తెనుగు పాట)

***Lyrics:*** *Devulapalli KrishnaSastri* ***Music:*** *G. K. Venkatesh* ***Singer(s):*** *P. Susheela* ***Movie:*** *America Ammai*

paaDanaa tenugupaaTa paaDanaa tenugu paaTa
paravaSanai mee eduTa mee paaTa
paaDanaa tenugu paaTa

kOvela ganTala ghana ghanalO gOdaavari taragala gala galalO
kOvela ganTala ghana ghanalO gOdaavari taragala gala galalO
maavula thopula mOpulapainaa masalE gaalula gusagusalO
manchi mutyaala pETa madhuraamRutaala tETa oka paaTa
paaDanaa tenugupaaTa  paravaSanai *(music)* ne paravaSanai mee eduTa mee paaTa

tyaagaya kshEtraya raamadaasulu
tyaagaya kshEtraya raamadaasulu
taniviteera vinipinchinadi naaDu naadulaa kadilinchedi
vaaDa vaadalaa kariginchedi
chakkera maaTala mooTa chikkani tEnela vooTa oka paaTa
paaDanaa tenugupaaTa

ollanta vayyaari kOka kanulaku kaaTuka rEkha
ollanta vayyaari kOka kanulaku kaaTuka rEkha
meLLO taaLi kaaLLaku paaraaNi merisE kumkuma boTTu
ghallu ghalluna kaDiyaalandelu allanallana naDayaaDe
telugutalli peTTani kOta tenugunu naaTa pratichOTa oka paaTa
paaDanaa tenugupaaTa

Paadana Telugu pata (పాడనా తెనుగు పాట)

***Lyrics:*** *Devulapalli KrishnaSastri* ***Music:*** *G. K. Venkatesh* ***Singer(s):*** *P. Susheela* ***Movie:*** *America Ammai*

పాడనా తెనుగుపాట పాడనా తెనుగు పాట

పరవశనై మీ ఎదుట మీ పాట

పాడనా తెనుగు పాట

కోవెల గంటల ఘన ఘనలో గోదావరి తరగాల గల గలలో

కోవెల గంటల ఘన ఘనలో గోదావరి తరగల గల గలలో

మావుల తోపుల మోపులపైనా మసలే గాలుల గుసగుసలో

మంచి ముత్యాల పేట మాధురామృతాల తేట ఒక పాట

పాడనా తెనుగుపాట పరవశనై *(music)* నే పరవశనై మీ ఎదుట మీ పాట

త్యాగయ క్షేత్రయ రామదాసులు

త్యాగయ క్షేత్రయ రామదాసులు

తనివితీర వినిపించినది నాడ నాడులా కదిలించేది

వాడ వాడలా కరిగించేది

చక్కెర మాటల మూట చిక్కని తేనెల వూట ఒక పాట

పాడనా తెనుగు పాట

ఒళ్ళంత వయ్యారి కోక కళ్లకు కాటుక రేఖ

ఒళ్ళంత వయ్యారి కోక కళ్లకు కాటుక రేఖ

మెళ్ళో తాళి కాళ్లకు పారాణి మెరిసే కుంకుమ బొట్టు

ఘల్లు ఘల్లున కడియాలందెలు అల్లనల్లన నడయాడె

తెలుగుతల్లి పెట్టని కోట తెనుగు నాట ప్రతిచోటా ఒక పాట

పాడనా తెనుగు పాట